సైకిళ్లు అందిస్తున్న ఎమ్మెల్యే మురళినాయక్

దాతల సహకారాన్ని అందిపుచ్చుకోవాలి

కేసముద్రం, జనవరి 4 : విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని చదువులో రాణించాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని కల్వల గ్రామ జడ్పీఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థినులకు హనుమకొండలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సర్పంచ్ గంట సంజీవరెడ్డి, ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు రవీంద్రనాథ్, సతీశ్, శ్రీనివాస్, గ్రామస్తులు రాజు, గం ట రామ్మోహన్‌రెడ్డి, గండి శ్రీనివాస్, గంట కవిత, హెచ్ఎం నరేందర్, ఉపాధ్యాయులు చీకటి వెంకట్రామనర్సయ్య పాల్గొన్నారు.

12న సర్వసభ్య సమావేశం

నర్సింహులపేట, జనవరి 4 : మండల కేంద్రంలో ఈ నెల 12న ఎంపీపీ టేకుల సుశీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బీ భారతి గురువారం తెలిపారు. అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **THATIPAMULA UPENDRA CHARY, S/O. BHADRAIAH** Resident of H.No. 11-53/1, Sai Nagar Opposite Main Road, Thorrur Village and Mandal of Thorrur, Mahabubabad Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

పురపాలకసంఘం తొర్రూరు, మండలం, మండల పరిషత్తు తొర్రూరు, జిల్లా మహబూబాబాద్, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ పరిధిలో గల తొర్రూరు రెవెన్యూ గ్రామములోని సర్వే నెం. 94 మింజంలే ప్లాటు నెం. 7 లోని ఖాళీ స్థలం విస్తీర్ణం 150.00 చ.గజాలు సమము 125.41 చ.మీ.లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. (సమీప డోర్ నెం. 14-0) హద్దులు: తూర్పు: అమ్మాపురం పోవు రోడ్డు, పడమర: పెండోట సోమేశ్వర్ చారి గారి స్థలము, ఉత్తరం: ప్లాటు నెం. 8 లోని స్థలము, దక్షిణం: ప్లాటు నెం. 6 లోని స్థలం.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **REDDABOINA SARAMMA, S/O. LAXMAIAH,** Resident of H.No. 5-67, SVN Road, Thorrur Village and Mandal of Thorrur, Mahabubabad Dist., by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

గ్రామ పంచాయితి వెలికట్ట, మండలం తొర్రూరు, జిల్లా మహబూబాబాద్, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ పరిధిలో గల వెలికట్ట రెవెన్యూ గ్రామములోని సర్వే నెం. 176/AA/1, 176/AA/2, 177/A1/1, 177/A1/2, 177/A1/3, 177/A5/1, 177/A5/2, 178/1/1, 178/1/2, 178/A, 178/B మింజంలే లోని ఖాళీ స్థలం విస్తీర్ణం: 100.00 చ.గజాలు సమము 83.61 చ.మీ.లు., ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు, ఏవార్లు, భాణునకు సంబంధించినది కాదు. హద్దులు: తూర్పు: ప్లాటు నెం. 82 లోని ఖాళీ స్థలము, పడమర: 20 ఫీ. ప్రహాజుదు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం. 71 లోని ఖాళీస్థలము, దక్షిణం: ప్లాటు నెం. 70/1 లోని గొడుగు జ్యోతి గారి ఖాళీ స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

కురవి: నేరడలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

మహబూబాబాద్ రూరల్ : ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

మహబూబాబాద్: ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

కొనసాగుతున్న ప్రజాపాలన

- ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు
- అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు
- డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

కురవి, జనవరి 4: అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందిస్తామని ప్ర భుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా క్టర్ రాంచంద్రూనాయక్ అన్నారు. గురువారం మం డలంలోని నేరడలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యా రెంటీలను అమలు చేస్తామన్నారు. ప్రజాపాలన స్పెషల్ ఆఫీసర్ నర్సింహారావు, త హసీల్దార్ సునీల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసాచారి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరభద్రం పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలి

మహబూబాబాద్ : ఆరు గ్యారెంటీల కోసం ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రా మ్మోహన్‌రెడ్డి మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. గురువారం ఆయన 25, 33వ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నదన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీలో కొనసాగే ప్రతి అభివృద్ధి పనిని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పూర్తి చేయించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ కటంగూరి ప్రసన్నా రాణి, డీఈ ఉపేందర్, ఏఈ సురేశ్, కౌన్సిలర్లు బోన గిరి గోపిరత్నం, గంగాధర్, నోడల్ ఆఫీసర్ శ్యామ్ గుప్తా, సీడీపీవో డె బోరా, మెప్మా డీఎంసీ విజయ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, మెప్మా, అంగన్ వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కురవి : పోలోపల్లిలో దరఖాస్తుల స్వీకరిస్తున్న ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్

ఆరుగ్యారెంటీలపై అనుమానాలను నివృత్తి చేయాలి

తొర్రూరు: ఆరు గ్యారెంటీలపై ప్రజలకున్న అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని ఎంపీపీ తూర్పాటి చిన్నఅంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు నెల రోజులు పూర్తి కావొస్తున్నా ఇప్పటి వరకు రైతుబంధు అందకపోవడం దారుణమన్నారు. పింఛన్లు ఒక నెల దాటాక వచ్చాయన్నారు. రెండో పంట వేసుకోవడానికి సిద్ధంగా ఉన్న రైతులకు నేటికీ రైతుబంధు వేయలేదని, సాగునీళ్లు కూడా అందండం లేదన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆటో, క్యాబ్ డ్రైవర్లు జీవితాలు బజారున పడ్డాయన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా జీవనోపాధిని కల్పించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తామని చెబుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అనుమానాలున్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సింగారపు కుమార్, వైస్ ఎంపీపీ శ్యా మ్ సుందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్‌అంకూస్, సర్పంచ్ పందుల యాకయ్య, ఉపసర్పం చ్ గజ్జి రాజు, వార్డు సభ్యులు పులి మురళి, గుండగాని కవిత, పీ కిరణ్, పయ్యావుల రామక్క, గ్రామస్తులు పీ సోమలింగం, డీ భాస్కర్, పీ రాజ్‌కుమార్, హెచ్ యాకయ్య, పీ ప్రవీణ్, శీలం అండమ్మ, అండమ్మ, ఎంపీవో గౌస్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన..

డోర్నకల్: డోర్నకల్ మండలంలోని హూన్యతండా, జోగ్యతండా, గొల్లచర్ల, రాముతండా గ్రామాల్లో, మున్సిపాలిటీలో 15 వార్డుల్లో గురువారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఆరు గ్యారెంటీల కోసం అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో చలపతిరావు, తహసీల్దార్ నాగభవాని, సర్పంచ్ గుగులోత్ దేవీశంకర్, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎంపీవో మున్వర్ భేగ్, ఆర్ఐ రామా, ఏపీఎం శంకర్, పంచాయతీ కార్యదర్శి రమణమూర్తి, బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ శంకర్ పాల్గొన్నారు.

నిరుపేదలకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు: తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా పల్లెలోని ప్రతి నిరుపేదకు న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గురువారం ప్రజాపాలనలో కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి, వీఎస్ లక్ష్మీపురం, రెడ్యాల గ్రామాల్లో, నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని ఆరు గ్యారెంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామసభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యా రెంటీల కోసం ప్రజలు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు ఏ సమస్యలున్నా మండల, జిల్లా స్థాయి అధికారులు నివృత్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ నోడల్ అధికారి సూర్యనారాయణ, ఆర్డీవో అలివేలు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సెక్రటరీ శేఖర్, నెల్లికుదురులో స ర్పంచ్ సంధ్యారాణి, ఎంపీటీసీ గోవర్ధన్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సూర్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి రామారావు, ప్రజాపాలన టీం టీడర్లు రాజు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఏఎంవో చంద్రశేఖర్ ఆజాద్

విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలి

నర్సింహులపేట, జనవరి 4: విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలని జిల్లా అకాడమిక్ మా నిటరింగ్ అధికారి చంద్రశేఖర్‌ఆజాద్ సూచించారు. గురువారం మండలంలోని గోల్‌బోడ్కతండా పరిధిలోని బోడ్కతండా పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, విద్యా కార్యక్రమాలు, మధ్యాహ్న భోజన నిర్వహణను స్వయంగా చూసి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. సీఆర్పీలు, ఐఈఆర్పీలు నిర్వహిస్తున్న బడి బయట పిల్లల సర్వే, ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వేను పరిశీలించి, గుర్తించిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సర్వేలో గుర్తించిన విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సీఆర్పీలు శేషుకుమార్, వీరన్న, ఐఆర్పీలు యా కాంబరం, ఉపాధ్యాయులు ఉపేందర్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

డీఈవో రామారావు

నెల్లికుదురు, జనవరి 4 : ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని డీఈవో పీ రామారావు అన్నారు. మండంలోని మునిగలవీడు ప్రాథమిక పాఠశాల, బ్రాహ్మణకొత్తపల్లి ప్రాథమికొన్నత పాఠశాల, రాజులకొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మునిగలవీడు పాఠశాలలో ముందస్తు లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయుడికి ఒకరోజు వేతనం నిలిపివేయాలని మునిగలవీడు కాంప్లెక్స్ హెచ్ఎంను ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో తహసీల్దార్ రాజుతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. సమయపాలన పాటించాలన్నారు.

మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలిస్తున్న రామారావు

ఉపాధి నిధులు దుర్వినియోగం

సోషల్ ఆడిట్‌లో గుర్తింపు, రికవరీకి ఆదేశం

చిన్నగూడూరు, జనవరి 4: ఉపాధి పథకంలో సోషల్ ఆడిట్ కార్యక్రమం గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగింది. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులపై వారం రోజులుగా తనిఖీ బృందాలు ఇంటింటి సర్వే చేసి తయారు చేసిన నివేదికలను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఏపీడీ శ్రీమతి శాంతికుమారి మాట్లాడుతూ.. మండలంలోని 10 గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల్లో రూ.7,69,950 దుర్వినియోగమైనట్లు సోషల్ ఆడిట్‌లో గుర్తించామన్నారు. బాధ్యుల నుంచి రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. జిల్లా అంబుడ్స్‌మెన్ ఆదాం, ఎంపీపీ వల్లూరి పద్మ, ఎంపీడీవో శ్యాంసుందర్, ఎంపీవో యాకయ్య, ఈజీఎస్ సిబ్బంది, సోషల్ ఆడిట్ టీమ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **VANAM KALAVATHI** (New Name), previously called **VANAM KALAVATI** (Old Name), residing at H.No. 10-9-95/A, Girmajipeta, Warangal City & Dist.- 506002, T.S., and solemnly declare.
NTW-13596

CHANGE OF NAME

★**I, PENDEM SAVITRI, R/o. 4-77, LIC** Colony, Vidyaranyapuri, Warangal-506 009, T.S. Changed My Name as PONNALA SAVITHRI, W/o. Ponnala Shyamsunder.
NT-319318

అమ్మబడును

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

WANTED

★**త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403

WANTED HOSPITAL STAFF

★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12pm to 2pm.
NTW-0334

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వేములపల్లిలో కళాజాత

దంతాలపల్లి, జనవరి 4 : మండలంలోని వేములపల్లి గ్రామంలో మూఢ నమ్మకాలపై పోలీసులు కళాజాత నిర్వహించారు. దంతాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి కళా బృందం వారు రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాల నివారణ, గుడుంబా, గంజాయి తాగడం వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, గణేశ్, వెంకన్న, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ లేఔట్ హద్దురాళ్ల తొలగింపు

దంతాలపల్లి, జనవరి 4: మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో వరంగల్-ఖమ్మం రహదారి పక్కన అనుమతి లేకుండా అక్రమంగా చేసిన లేఔట్ హద్దురాళ్లు, గోడలను గురువారం గ్రామ పంచాయితీ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా మండల పం చాయతీ అధికారి అప్సర్‌పాషా మాట్లాడుతూ.. గ్రామాల్లో హైవే పక్కన ఎలాంటి అనుమతులే లే ఔట్ హద్దురాళ్లను వేసినట్లు తమ దృష్టికి రావడంతో గతంలో నోటీసులు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ స్పందించకపోవడంతో లే ఔట్ హద్దురాళ్లను తొలగించామన్నారు. పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

గార్ల, జనవరి 4: మండలంలోని తిర్లాపురం గ్రామంలో గురువారం వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్సై జీన త్‌కుమార్ కథనం ప్రకారం.. తిర్లాపురానికి చెందిన తేజావత్ అమర్‌సింగ్ తన భార్య ప్రియాంకతో గొడవ పడి ఇంట్లో నుంచి ఈ నెల 2న వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా అమర్‌సింగ్ ఆచూకీ దొరుకలేదు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి

వేతన ఒప్పందం కాకుంటే సమ్మె తప్పదు

బయ్యారం, జనవరి 4 : పెంకు కార్మికుల వేతన ఒప్పందం జరగకుంటే ఉ ద్యమం తప్పదని భారత కార్మిక సంఘాల సమా ఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు అర్రెళ్లి కృష్ణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబా ద్ జిల్లాలో ఉన్న పెంకు కా ర్మికుల వేతనాల ఒప్పందంపై గురువారం తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్, యజమానుల మధ్య పూర్ణ టైల్స్‌లో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ 2024 సంవత్సరానికి కార్మికులకు కాంట్రాక్టు రేట్లపై 15 శాతం, దినకూలి వేతనం రూ.35కు పెంచాలని డిమాండ్ చేశామని, కానీ యజమానులు తమ డిమాండ్లను పెడచెవిన పెట్టడంతో చర్చలు విఫలమయ్యాయన్నారు. యజమానులు నిర్లక్ష్య వైఖరిని వీడి రేట్లను పెంచి ఒప్పందం చేయాలని, లేనిపక్షంలో నిరవధిక సమ్మె దిగుతామని హెచ్చరించారు. ఈ చర్చ ల్లో యజమానులు మాగంటి ప్రసాద్, బండా రి వెంకన్న, సాంబశివరావు, అరవింద్, విక్రమ్‌రెడ్డి, పూర్ణరెడ్డి, యూనియన్ నాయకులు జే సీతారామయ్య, బీ రామ్‌సింగ్, ఎస్‌కే మదర్, ఏపూరి వీరభద్రం, రాంబాబు, శ్రీరాములు, దుర్గాప్రసాద్, లింగ్యా, లక్ష్మీనారాయణ, రవి లక్ష్మయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నందు (ఫైల్)

పెద్దవంగర, జనవరి 4 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని కొరిపెల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మట్టిపెల్లి నందు (24) బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లి డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు గూడ్స్‌వ్యాన్‌తో వెళ్తుండగా విజయవాడ-హైదరాబాద్ ప్రధాన రహదారిపై జగ్గయ్యపేటకు సమీపంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టింది. నందు అక్కడిక్కడే మృతి మృతిచెందాడు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు ఖాజామియా

నర్సింహులపేట, జనవరి 4 : సీనియర్ సిటిజన్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండల కేంద్రానికి చెందిన ఖాజామియా ఎంపికయ్యారు. గురువారం ఆయనను ఎంపీడీవో భారతీ సన్మానించారు. బాలయోగి స్టేడియంలో డిసెంబర్ 31న జరిగిన 65 సంవత్సరాల 200 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని రెండో స్థానంలోని లిచి రజతపతకాన్ని సాధించారు. 300 మీటర్ల పరుగు పందెంలో 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకం, ట్రిపుల్ జంపింగ్‌లో 5.50 మీటర్లు దూకి రెండో నిలిచి, రజతపతకం సాధించారు. ఫిబ్రవరిలో జరిగే జాతీయ క్రీడోత్సవాలకు అర్హత పొందాడు. ఆయనను సన్మానించిన వారిలో టీ యాదగిరెడ్డి, సర్పంచ్ వేముల రజితారెడ్డి, ఎంపీవో సోంలాల్, రాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాజమియాను సన్మానిస్తున్న ఎంపీడీవో భారతీ

గురుకుల ప్రవేశాల స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

పెద్దవంగర, జనవరి 4 : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే మంచి లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని హెచ్ఎం పీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిన్నవంగర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఐదో తరగతి విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే వెంకటేశం, రాష్ట్ర సీఆర్పీల సంఘం నాయకులు వెంకట్, సీఆర్పీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

8న అప్రెంటిస్‌షిప్ మేళా

మహబూబాబాద్ రూరల్, జనవరి 4 : ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 8న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్‌మేళాను నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందకు వివిధ కంపెనీలు పాల్గొంటాయని, అభ్యర్థులు ఆధార్ కార్డు, ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు. ఐటీఐ పాస్ అయిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం ..

తొర్రూరు, జనవరి 4 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో ప్ర వేశాలకు ఈ నెల 6వ తేదీ తుది గడువని ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని 2024 జనవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతి ప్రవేశాల పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు http:/tgcet. cgg. gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 4 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తొర్రూ రు మండల శాఖ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, జీవోల బుక్స్, వాల్ క్యాలెంబర్, టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, హైస్కూల్ హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ, రాజ శ్రీ కన్య, జ్యోతి, మాధవి, సంపత్, ఉప్పలయ్య, స్వామి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రమేశ్, ఎల్లగౌడ్, ఆయూబ్ ఖాన్, యాకస్వామి, వెం కటేశ్వర్లు, హైస్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు, జనవరి 4 : ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సంస్థ మానిటరింగ్ అధికారి రాయిశెట్టి యాకేందర్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో కళారంజని కళాజాత వారితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై వివరిస్తూ ఎలా వ